"భారత దేశంలో స్త్రీ స్థానం" అనే ప్రధానాంశం తీసుకుని, మహిళల సమస్యలు పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం కొందరు సభ్యులను పంపింది.

ఒక రచయిత్రిగా నాకు ఆహ్వానం వచ్చింది.

# అమ్మాయిలూ జాగ్రత్త

మాదిరెడ్డి సులోచన

వెంటనే మా బంధువుల అమ్మాయి సమస్య గుర్తుకు వచ్చింది. నేరక ఆ అమ్మాయి వివాహితుడు. బిడ్డల తండ్రి అయిన పురుషుడికి మనసు ఇచ్చింది. మనువు ఆడింది మొదటి భార్య భర్తపై కేసు పెట్టింది. మన వివాహపు చట్టం ప్రకారం భార్య అయితే తప్పు కాని ఉంపుడు కత్తె అయితే తప్పులేదట. ఎంత పద్దా భర్త కదా అని ఈ అమ్మాయి అతనికి ఉంపుడు కత్తెగా ఉంటున్నానని అంగీకరించింది. అది తలుచుకున్నప్పుడల్లా నాకు అదోలా ఉంటుంది.

ఆ రోజు జరిగిన గోష్ఠిలో 'వరకట్నం' 'స్త్రీధనం' 'స్త్రీలు - ఉద్యోగాలు' ఇంకా ఎన్నో సమస్యలు చర్చించాము. చివరిగా నా సందేహము వెలిబుచ్చాను.

"కొందరు యువతులు కారణమేదయితేనేం. వివాహితులయిన పురుషులను వివాహము ఆడితే, వారికి ఏవిధమయిన రక్షణ కల్పిస్తాము?" అన్నాను. నా సమస్య పాంతం వినలేదు.

"బహు భార్యత్వం అమలులో పెట్టమనా," అని ఒకరు.

"అన్ని కథల్లో ఇలాంటివి కనిపిస్తున్నాయి గాని. అమ్మాయిలు పిచ్చివారా? వారు వివాహమయినవాడిని తిరిగి వివాహమాడానికి?'' అని ఒకరు-

"లేని సమస్యలు సృష్టించకండి. మీ కథల్లో ఇలాంటి సమస్యలు సృష్టిసే కథ మంచి మలుపు తిరుగుతుంది." అని పేరో కరు తేలికగా తమ అభిప్రాయాలు వెల్లడించారు. దాంతో ఆ సమస్య అడుగున పడిపోయింది. నా కేదో అసంతృప్తిగా ఉంది. కథకురాలిని యినందుకు విచారపడ్డ క్షణం అది. మనము ఏం చెప్పినా కథలుగా భావించేవారికి ఏం చెబుతాం? అనవసరంగా వచ్చానేమో అని బాధపడ్డాను. ఇంటికి వచ్చి టీ త్రాగుతుండగా నా ప్రాణ స్నేహితురాలు రేణు పనిమనిషి వచ్చింది. "అమ్మ మిమ్మల్ని వెంటనే రమ్మన్నారమ్మా."

భర్త మెడికల్ రిప్రజెంటేటివ్. పనిమీద బొంబాయి వెళ్లాడు. చంటి పాపతో ఒక్కర్తె ఉంది. పాప కుట్టినా భయమే తనకు. అందుకే కబురుచేసి ఉంటుంది.

"పాపకు సుస్తీ చేసిందా?"

"లేదమ్మా. ఆడుకుంటోంది. ఎవరో బంధువులు వచ్చారు" అన్నది. నాకు తెలుసు. ఎవరయినా నన్ను చూస్తామంటే. తను తీసుకు రాలేని పరిస్థితుల్లో కబురు చేస్తుంది మా ఇద్దరికి అరమరికలు లేవు. "చూడమ్మా. నీ విసనకర్రలు" అంటుంది. డాక్టరు. అందు నా ప్రతిపని శ్రద్ధగా చేసుకునే ఇల్లాలు. సమయమే దొరకదు. నా మనసులో ఉన్న అసంతృప్తి కూడా నన్ను రేణు దగ్గరకు వెళ్ళమని తొందర పెట్ట సాగింది. కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని బయలుదేరాను.

రేణు బయటి వరండాలో ఆతృతగా చూస్తూ నిలబడింది. 'రా. క్రాంతి నీకోసమే చూస్తున్నాను "ఆమె కళ్లు నీటితో నిండాయి.

ఏమిటి రేణూ?" నా చేయి పట్టి పడక గదిలోకి లాక్కుపోయింది తలుపులు వేసింది.

"క్రాంతీ ఉదయమే ఒక స్త్రీ మూడేళ్ళ అమ్మాయితో వచ్చిందే. తను రాఘవ భార్యనని అంటుంది. మొదట మతి భ్రమించిందేమో అనుకున్నాను. ఇద్దరూ తీయించుకున్న ఫోటో ఉందే .." దాదాపు ఏడ్చినంత పని చేసింది రేణు. రాఘవ దాని భర్త. ఏ భార్యకయినా భర్తను గూర్చి అలాంటి వార్త తెలిస్తే భయమే కదా!

"పొరపాటు పడుతున్నావేమో రేణూ. వివాహానికి పూర్వం అతని తల్లి. దండ్రిని మీ వాళ్ళు చూశారని చెప్పావు కదూ?"

"లేదు క్రాంతీ పాప అచ్చు వారిలాగే ఉంది." అన్నది. నేను క్షణం ఆలోచించాను.

"తొందరపడకు. నేను ఆవిడతో మాట్లాడుతాను" తలుపు తీసి బయటికి వచ్చాను. వెనుకవైపు ఉన్న వరండా డైనింగ్ రూమ్‌గా వాడుతారు. అక్కడే ఆవిడ పిల్లకు అన్నం పెడుతోంది.

"నమస్తే! నేను రేణు స్నేహితురాలిని...."

"నమస్తే... కూర్చోండి." అన్నది. ఆవిడను పరీక్షగా చూశాను. ఇరవై రెండు, ఇరవై మూడు కంటే యెక్కువ లేదు వయసు. వేషధారణ చూస్తే చదువు, సంస్కారమున్న స్త్రీలాగే కనిపించింది. ఆవిడ కళ్ళలో కూడా నీళ్ళు తిరుగుతున్నాయి. రేణు అన్నట్టే పాప అచ్చు రాఘవలాగే ఉంది.

"ఎక్కడ ఉంటున్నారు?" అన్నాను.

"వివాహము అయ్యాక రెండేళ్ళు అత్తగారి ఊరిలో ఉన్నాను. అపర్ణ పుట్టిన దగ్గరనుంచి మా పుట్టింట్లో ఉంటున్నా నేను. ఉద్యోగం వెతుక్కుంటానని వచ్చారు...." చెప్పలేక ఏడ్చింది.

"ఊరుకోండి... ఊరుకోండి. రేణు పొరపాటేంలేదు." అన్నాను సాటి స్త్రీ మోసపోయిందన్న జాలితో.

"ఎవరి పొరపాటు కాదు. నా గ్రహపాటు. ఉద్యోగం దొరకగానే వచ్చి తీసుకు వెళతానని వ్రాసిన మనిషి. తను రాలేదు సరికదా దాదాపు సంవత్సరమున్నర నుంచి ఉత్తరాలు లేవు. నాన్నగారు హైదరాబాద్ వచ్చి ఆరా తీస్తే. ఉద్యోగం దొరికిందని, మరో వివాహం చేసుకున్నాడని తెలిసింది. నమ్మలేకపోయాను" అన్నది. కళ్ళు ఒత్తుకుని తలెత్తాను. అవతల గుమ్మములో నిల్చున్న రేణుకూడా కళ్ళు ఒత్తుకుంటోంది.

"మాకేం తెలియదండి. నిరుద్యోగినని, రేణుతో పరిచయం ఏర్పరుచుకున్నారు. తను అప్పటికే డాక్టరుగా పని చేస్తుంది. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా ఉద్యోగం వేయించింది ఏ మాత్రం వివాహితుడని తెలిసినా జాగ్రత్తపడేది."

"అంతా నా దురదృష్టం" అన్నది. ఇద్దరూ భోజనాలు చెయ్యలేదని వారి ముఖమే చెబుతుంది. ఇద్దరి చేతా రెండేసి ముద్దలు మింగించేసరికి పెద్దలు గుర్తుకు వచ్చారు. ఆవిడకు పనిమనిషిచేత పడక వేయించింది. ఆవిడ పెళ్ళిఫొటో తెచ్చి చూపింది.

"అయ్యో! పాపకు పాలు పట్టు. అమ్మను పంపించి వస్తాను" అని రేణు నా వెంట బయలుదేరింది.

"క్రాంతి ఇంకా సందేహమా?"

"లేదు రేణూ! ఫొటోలో స్పష్టంగా కనిపిస్తుంది. అదికాక అపర్ణ అచ్చం రాఘవగారిలాగే ఉంది"

"నేను పూర్తిగా మోసపోయాను...."

"అంతే. అనుకోవాలి. అందుకే మన వారు తెలిసినవారు కావాలంటారు. అటు



చదివేది! చదివించేది!! చదవాలని అనిపించేది!!!

సచిత్ర మాసపత్రిక గవర్నర్‌పేట, విజయవాడ-2



ఇటు ల్గి తరాల చరిత్ర ర్తవ్వతారేమో"

విజయవాడలో వారి తల్లి, తండ్రితో మాట్లాడాను క్రాంతి. వర్ణాంతర వివాహము కాబట్టి తమ ఆశీస్సు లుంటాయిగాని తాము రాలేమని అన్నారుకదా....

"రంకు నేర్చినమ్మ బొంకు నేర్వదా అన్నట్లు, అద్దె తల్లితండ్రులయి ఉంటారు" అన్నాను.

"ఇప్పుడేం చేద్దాం క్రాంతీ? ఆమె ఏడుపు గొంతుతో అడిగింది.

'రాఘవగార్ని రానియ్యి "

"నాకు చచ్చిపోవాలని ఉందే "

"పిచ్చి మాటలు మాటాడితే నాల్గు తంతాను. భర్తతో డిదే లోకం అన్నది సీతా సావిత్రి కాలం నాటిమాట రేణూ, నీవు ని కోసం జీవించాలి" అన్నాను.

"రాఘవను చూసే నీకు అనుమానం కలుగుతుందా?"

"గొప్ప నటుడు...... ఎంత దూరం వస్తావు? మళ్ళీ ఒంటరిగా రావాలికదా, వెళ్లి నేను వెడతాను."

"సరే ..." నిరాశగా వెను తిరిగింది.

"రేణూ! నాకు ఒక మాట ఇవ్వు. ఏలాంటి అఘాయిత్యం చెయ్యనని ....." చేయి చాపాను. ఆమె ఇచ్చింది. ఆనవ్వులో జీవంలేదు.

"లేదు. ఏం చెయ్యను అత కోసమైనా బ్రతకాలి" అన్నది. మాతృత్వం ఎంత మహత్తరమైనది! ఆ ప్రేమ మిగతా అన్నింటిని మరిపిస్తుంది కాబోలు. రేణు దూరం వెళ్ళాక త్వర త్వరగా ఇంటిదారి పట్టాను.

మర్నాడు మా బడిలో ఇన్‌స్పెక్షన్‌తో అసలు ఆలోచించటానికి తీరలేదు. మూడవ రోజు బడినుంచి వచ్చి టీ తాగుతుండగా శ్రీవారు వచ్చారు.

"ఇందాక మార్కెట్టులో రాఘవ కని పించాడు క్రాంతి. పూలరంగడిలా ఉన్నాడు"

"అతనికేం కష్టమండీ! ఇద్దరు భార్య లుంటే. ఒక భార్య సంపాదించి పెడుతుంది మరో భార్య వంట చేసి పెడుతుంది." అన్నాను కసిగా. ఒకసారి వెళ్ళి రేణును చూసి రావాలి, అలాగే ఏమంటాడో మహాను భావుడు వినాలి.

"నేనూ ఒకసారి రేణుని చూసి వస్తాను."

"నేనూ రానా? ఇద్దరు భార్యల నడుమ రాఘవ ఎలా ఉంటాడో చూడాలి."

"రేణు సిగ్గుపడుతుంది. మరో రోజు వెడదాం." అన్నాను.

"ఏం భయంగా ఉందా. అతడిని చూసి నేను మారిపోతానని హాస్యంగా అడిగారు.

"ఏం అతడిని చూసే నేర్చుకోవాలా? ఊం అంటే ఊడిపోయే బంధాలు అంత లతో ముడివేసే మూర్ఖులు కాదని తమరు గ్రహించాలి." అని బయటకి నడిచాను.

రేణు గదిలో ఉందేమో. ఆమె మాత్రం మూర్తీభవించిన శోక దేవతలా ఉంది. హాల్లో ఉన్న చిన్న మంచము మీద ఆమె కూతురు నిదురపోతుంది ప్రక్కనే కూర్చుంది.

మాట్లాడితే ఏడ్చేలా ఉంది. అందుకే లోపలికి వెళ్లాను. - రేణు గంభీరంగా కూర్చుంది. రాఘవ ఏదో చదువుకుంటు న్నాడు "సారీ!...." వెనక్కు తిరిగాను. అతనుంటే ఇల్లు నిశ్శబ్దంగా ఉంటుందా అనుకుని గదిలోకి వెళ్ళాను.

"రా క్రాంతీ! ఎంతసేపటి నుంచీ నాకేసి చూస్తున్నారు"? రుద్ధ కంఠంతో అంది రేణు.

"రండి... రండి" రాఘవ కూడా పిల వటంతో వెళ్ళక తప్పలేదు. వెళ్ళి మోడా లాక్కొని కూర్చున్నాను.

"చూడండి క్రాంతీ! మీరు రచయిత్రు లేమో. ప్రేమకు నిర్వచనము చెప్పగలరా?"

"మిదగ్గర నేర్చుకుంటుంది లెండి. పెళ్ళి ప్రేమ అంటే ఏమిటో!" వెటకారము చేసింది రేణు.

"చూడండి మీ స్నేహితురాలు పెనము మీది పేలపుగింజలా ఎగిరెగిరి పడుతోంది. నాకు ప్రేమ, పెళ్ళి అంటే ఒక నిశ్చితమైన అభిప్రాయం కలుగక మునుపే నావివాహం జరిపించేశారు. నేను రేణును ప్రేమించాను తప్పా?"

"ప్లీజ్! రాఘవా. దయచేసి ఆ ప్రేమ పేరు నా ముందు ఎత్తవద్దు" కోపంతో వణికిపోతుంది రేణు.

"నేను చెప్పింది నిజం. ఆవిడతో నా కెలాంటి సంబంధంలేదు."

"సిగ్గులేదు ఆ మాట అనటానికి?"

"రేణూ! నేను సిగ్గు పడే పని చెయ్య లేదు. మీ ప్రక్కఇంట్లో అద్దెకు వచ్చి నప్పుడు మొదటిసారి నిన్ను చూశాను. ప్రేమించాను. పెళ్ళి చేసుకున్నాను."

"ఉద్ధరించారు! మొదటే వివాహమయిం దని ఎందుకు చెప్పలేదు?"


"నామనసులో నాకు వివాహంఅయినట్టు భావించలేదు కనుక. ఆ మాటే మీ వాళ్ళతో చెప్పాను"

"చాలే సమర్థింపు." రేణు ఆవేశంలో మాటాడలేకపోయింది.

"చూడండి. మీ విషయం తనతో పూర్తిగా తేట తెల్లంగా చెబితే ఇష్టమయితే అంగీకరించేది, చెప్పకపోవటం చాలా పొరపాటు." అన్నాను.

"కాదని నేను అనటంలేదు. నా తప్పుకి ఏ శిక్ష విధించినా సిద్ధమే" అన్నాడు.

"ఆయనతో చెప్పవే క్రాంతీ. తక్షణం



ఆవిడను తీసుకుని ఈ ఇలు వదలి పొమ్మను" రెండు చేతులతో ముఖం దాచుకుంది. రేణు కొన్ని నిశ్చితమయిన అభిప్రాయలున్న స్త్రీ తండ్రి పోయినా. మేన మామల అండదండలతో, స్కాలర్ షిప్‌తో మెడిసిన్ చదివింది. కొందరు ఏమనుకుంటారంటే వివాహం కాదని భయపడి దొరికిన వాడిని చేసుకుంటారని. అది రేణు విషయంలో ఎంత మాత్రం నిజం కాదు. తన మేనమామ కొడుకులిద్దరూ తనను చేసుకుంటామని వచ్చే వారిని అన్నలుగా భావించానని నిరాకరించింది.

"రేణూ!"

"అవును రేణునే. మిమ్మల్ని ఎంతగా అభిమానించాను. ఈ క్షణం అంతగా ద్వేషిస్తున్నాను. వెళ్ళిపో..."

"నా నిర్ణయం కూడా విను రేణూ. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ ఇల్లు వదలిపోను అర్థం అయిందా?"

"నేనే వెళ్ళిపోతాను లెండి."

"రేణూ! ఆవేశపడకు" వెళ్ళే రేణు చెయ్యి పట్టి ఆపాను.

"నాదే ఆవేశం అంటావా?" రేణు ఏడిచింది.

"రేణూ! జరిగిందాన్ని గురించి ఎంత బాధపడినా లాభంలేదు. జరుగబోయే విషయాన్ని గూర్చే ఆలోచించాలి." నా ప్రక్కన కూర్చోబెట్టుకున్నాను మరో మోడామీద.

"అది కాదు రాఘవగారూ. ఇప్పుడు ఇష్టంలేని వివాహాలు ఎన్ని రద్దుకావడం లేదు? ఒక్కసారి విషయం రేణుకి చెప్పి విడాకులు తీసుకుంటే హాయిగా ఉండేది కదా!"

"నాకు అప్పుడు అంతగా ఆలోచన రాలేదు. మరోవేపు రేణు అంగీకరించదేమోనన్న భయముండేది. మీరు స్వార్థమే అనుకోండి మరేదైనా అనుకోండి."

"మరి ఇప్పుడు ఆమె గురించి ఏమాలోచించారు.

"ఆమె కిష్టమయితే మరొకరిని చేసుకుంటే. నాకేం అభ్యంతరం లేదు. అలా కాకుంటే, నెల నెలా కొంత డబ్బు పంపుతాను తన పుట్టింట్లో ఉంటుంది."

"మూడు సంవత్సరాలుగా మీరు డబ్బు పంపితేనే మా వాళ్ళు పోషించారా! ఇంక ముందు అలాగే పోషిస్తారు లెండి. ఇక ఈవిడతోనయినా సక్రమంగా ఉండండి, పాత ఒక రోత, కొత్త ఒక వింతగా భావించకండి"

అందరం చూశాం. గుమ్మములో ఆమె నిల్చుంది. అతను కొర కొర చూశాడు.

"చూడండి.... తల్లి తండ్రి బలవంతం మీద వివాహం చేసుకుంటే ఇలాగే ఉత్తరాలు రాస్తారా! "చేతిలోని ఉత్తరాలు నా మీదకి విసిరింది. అతని ముఖం ఎర్రగా మారిపోయింది విచ్చుకున్న ఉత్తరంలోని అక్షరాలు వద్దనుకున్నా నా కంటబడ్డాయి.

నా ప్రియాతి ప్రియమైన సరూ!

కాగితాన్ని మడిచాను. పూర్తిగా చదవలేదు

"చదవండి. మరేం పరవాలేదు. సరోజ. సరోజ అంటూ పలువరిస్తూ రాశారు" ఆమె వెక్కుతూ అన్నది.

"అవును రాశాను! రేణును చూడక ముందు రాశాను" నిబ్బరంగా అన్నాడు అతను. ఆ నిబ్బరం కరువయ్యేనా స్త్రీ అబలగా పరిగణింపబడుతుంది?

"ఏం రేణు కంటే అందమయినవారు. ఆస్తిగలవారు కనిపిస్తే అప్పుడు రేణును మరిచిపోతావు కదూ ..ఛీ .. ఛీ ..." ఆమె అసహ్యంగా చూసింది.


"నా ఇష్టం. నువ్వు ఈ క్షణం వెళ్ళిపో."

"వెళ్ళి చేతులు ముడుచుకుని కూర్చుంటానను కుంటున్నారేమో మీ అంతు తేలుస్తాను."

ఎంత సున్నితమయిన పరిస్థితి ఏం చెప్పగలను! కొన్ని నిమిషాలు మౌనంగా దొర్లిపోయాయి.

"నేను వెళ్ళిపోతున్నాను. మీరయినా క్షేమంగా ఉండండి." అసహాయంగా ఏడ్చింది. ఆమె వెళ్ళి తన బ్యాగులో సామాన్లు సర్దుకుంది. రేణు ఆవేశంగా లేచింది. ఆమె ఎదురుగా నిల్చుంది.

"చూడండి, మీరు ఈ విషయంలో ఎంత నిరపరాధులో నేను అంతే. నన్ను ఆలోచించుకోనివ్వండి. చీకటి పడింది. ఇప్పుడు ఒంటరిగా ఎలా వెళ్తారు?"



వెలుగుల జల్లులు

ఫోటో : ఎ. వి. శంకరశాస్త్రి, గన్నవరం

"జీవితాంతం ఒంటరిగా వెళ్ళాల్సిన దాన్నే. మరేం పరవాలేదు"

"నా మాట వినండి. రేపు మీ నాన్నగారు వస్తారు. అప్పుడు ఆలోచించుకుందాము."

"అవునంత సరోజినిగారూ. చీకటి పడింది. బయటికి వెళ్ళినా మీ ఊరి బస్సు దొరకదు." అన్నాను. ఆమె ఆగిపోయింది. పది నిమిషాలుండి వచ్చేశాను. ఏంచేయాలో తోచలేదు. ఎంత ప్రయత్నించినా సరోజ మీద కోపం రావటంలేదు. జాలికల్గుతుంది. ఆర్థిక స్వాతంత్రంలేని స్త్రీ ఎలా ఒంటరిగా జీవించగలదు. పుట్టింట్లో అయినా. మరెక్కడయినా తను బాగుంటేనే గౌరవం లభి

రైతు సోదరులకు

దీపావళి శుభాకాంక్షలు

కృషి ఫర్టిలైజర్సు

నిడదవోలు

పశ్చిమ గోదావరి జిల్లా,

ఫోను : 135

బ్రాంచీలు :

ద్వారపూడి

తూర్పు గోదావరి జిల్లా

విజయవాడ

కృష్ణా జిల్లా

"కృషితోనాస్తి దుర్భిక్షం"

స్తుంది. జీవితంలో ఎంత భాగం గడిచిం దని ఆలోచిస్తూ ఇంటికి వచ్చాను. ఆతరు వాత రేణును కలుసుకోవటం వీలు కాలేదు. జిల్లాలకు ప్రాక్టికల్స్ ఎక్జామినర్ గా వెళ్లాను. నాపని ముగించుకు వచ్చాక, ఓ రెండు రోజులు ఇల్లు సర్దుకోవటంతో సరిపోయింది.

"పని కుర్రాడి చేతి భోజనంతో జువ్వ వచ్చిపోయింది. డైటింగ్ ఆటోమాటిక్ గా వచ్చేస్తుంది." అన్నారు శ్రీవారు బయట నుంచి వస్తూనే.

"మీరు వంట నేర్చుకోండి స్త్రీలు ఉద్యోగాలు చెయ్యటం లేదూ."

"అలా అయితే పురుషులంతా రాఘవలా చెయ్యాలి. నిన్న తోటక సినిమా కెడితే ఇద్దరి భార్యలతో అతని హంగు చూస్తే అసూయ వేసిందనుకో."

"నిజం చెబుతున్నారా!"

"అబద్ధం చెప్పే ఖర్మ నాకేం పట్టింది. కావాలంటె వెళ్ళి చూడు. ఎందుకో... నువ్వు లేనప్పుడు ఇంకో భార్య ఉంటే బావుండును అనిపించింది."

అప్పుడు వారి హాస్యం నా బుర్ర కెక్క లేదు పని తెముల్చుకుని రేణు ఇంటికి వెళ్లాను. ఆయా ఇద్దరి పిల్లలను బయట ఆడిస్తోంది.

"అమ్మ లేదమ్మా. నుటా లేవలో రాగా వారంట పోయింది" అన్నది.

"నేను వచ్చానని చెప్పు. రాగానే ఒక సారి రమ్మన్నానని చెప్పు."

"సరోజమ్మ ఉంది. అయ్య వచ్చిండు"

తప్పదన్నట్టు లోపలికి అడుగు పెట్టి, డైనింగ్ హాలు పరదా తొలగించాను. నా ఆశ్చర్యానికి అంతులేదు. రాఘవ నోరు చాపాడు. సరోజ సిగ్గు పడుతూ ఏదో త్రుంచి నోటో పెట్టటం గ్రహించాను. పరదా వదిలేశాను అప్రయత్నంగా.

"ఏమిటి అలరి పదలండి." సరోజ గొంతు అది. నోట్లో ముద్ద ఉందేమో రెండు నిముషాలు మాట్లాడలేదు.

"సరూ! నువ్వు వచ్చాక మళ్ళీ కడుపు నిండా భోజనం.'

"అన్నీ కబుర్లు ..."

"నిజం సరూ! రేణును వాళ్ళమ్మ మగాడిలా పెంచింది."

"ఏండి బాబూ మీ మాటలు నమ్మం చెవడు. నామీద ప్రేమలేదన్నారు"

"అదంతా నీ కోసం నీ మంచికోసం. అపర్ణకోసం ..." ఇక వినలేకపోయాను.




వెనుతిరిగాను. నా చెప్పుల చప్పుడు గట్టిగానే వినిపించింది. వారు మరో లోకంలో ఉన్నారు. బ్రతుక నేర్చిన మగవాడు అనుకున్నాను. ఇంటికి వచ్చి వారితో విషయాలు చెప్పి కాస్త తేలికపడ్డాను.

"అతను మంచి నటుడు. ఇద్దరి దగ్గర చెరో మాట చెప్పి హాయిగానే ఉంటాడు చూడు" అన్నారు.

"అలా ఉంటే ఒకందుకు మంచిదే లెండి" అన్నాను. రాత్రంతా రేణును గూర్చే ఆలోచించాను. వ్యక్తిగా, స్వతంత్రంగా బ్రతికిన మనిషి తన జీవితంలో మరొకరు భాగం పంచుకోవటం సహిస్తుందా! నా ప్రశ్నలకు జవాబులు దొరకలేదు. మూడు రోజులయినా రేణు రాలేదు. వెడదామని తయారవుతుండగా రేణు వచ్చింది.

"పాపేది"

"నాల్గు రోజులకే సరోజ దగ్గర మచ్చిక అయింది. రానని గోల. సరే అని వదిలేశాను" అన్నది అతి సామాన్యంగా. ఇంట్లోకి వచ్చి కూర్చున్నాము.

"మొన్ననే వద్దామని తయారు అయ్యే సరికి మామయ్య అమ్మ వచ్చారు. రెండు రోజులు వారి గోల."

"ఎందుకు?"

"ఎందుకేమిటి, సరోజ విషయంలో ఇద్దరం మోస పోయినప్పుడు కష్టమో, సుఖమో ఇద్దరం అనుభవించాలని నేను నిశ్చయించుకున్నానే. అది కాక అపర్ణ ఆడపిల్ల. మన వాళ్ళింకా తప్పెవరిదయినా



స్త్రీ నెత్తిన రుద్దాలనే దృక్పథం కలవారు."

"అందుకని ఆవిడను శాశ్వతంగా ఇక్కడే ఉండి పొమ్మన్నానా? రాఘవన్నదే మంచిపని. డబ్బు పంపించండి" అన్నాను ఏమంటుందో చూద్దాం అని.

"ఎక్కడో ఆత్మ న్యూనతతో బాధ పడుతూ బ్రతికే బదులు ఇక్కడే ఉండనియ్యవే. భార్యల చాటున పని మనుషులతో కాలక్షేపం చేసే భర్తలు ఎందరులేరు. నేను కాంప్రమైజ్ అవుతున్నాను" అన్నది. ఆ మాటల వెనుక యెంత అసహాయత?

"కొన్నాళ్ళు పోతే ఆవిడ తలకెక్కి కూర్చుంటుంది. అప్పుడు నువ్వే పరాయి దానవు అవుతావు."

"కావచ్చు క్రాంతీ, రాత్రింబవళ్ళు ఆలోచించినా ఇంతకంటే మంచి పరిష్కారం నాకు కనిపించలేదు."

"నువ్వు... నువ్వు చాలా పెద్ద త్యాగం చేస్తున్నావు."

"వద్దే అలాంటి మాటలకు. త్యాగం, ప్రేమ అంటే మంట పుడుతుంది నాకు" అన్నది.

ఆలోచిస్తూ ఉండిపోయాను. వారు ఎలా ఉంటారన్నది కాలమే నిర్ణయించాలి. రేణు ఎక్కువ భాగం బయటనే ఉంటుంది కాబట్టి పరవాలేదు అనుకుంటారు అవివాహితులు. కొన్నాళ్ళు పోతే ఆవిడే పెత్తనం చెలాయిస్తుంది అంటారు మరికొందరు. కాఫీ త్రాగి వెళ్ళిపోయింది రేణు. విషయమంతా విని శ్రీవారు రేణు నిర్ణయాన్ని సమర్థించలేదు.

"డాక్టరు చదివింది, హాయిగా, వేరుగా ఉంటేనేం?"

"ప్రేమ గుడ్డిదండీ బాబూ. అది రాఘవను వదిలి ఉండలేదు." అన్నాను. రేణు మాటలు మననం చేసుకుంటూ.

"రేణులా స్వతంత్రంగా బ్రతుకగలిగే శక్తి ఉన్నవారు తెగింపు చేయకపోతే, ఇక మామూలు స్త్రీల సంగతి ఆలోచించవలసిన పనేముందిలే" అన్నారు. ఆ విషయం దాదాపు మరిచేపోయాను.

మాది హైస్కూల్ నుంచి జూనియర్ కాలేజిగా మార్చారు. కొత్తగా ఎం. ఎస్సీ. పాసయి వచ్చింది తంగం. చక్కగా ఉంటుంది. అకస్మాత్తుగా ఓరోజు స్వీట్స్ తెచ్చి తను వివాహం చేసుకున్నట్టు ప్రకటించింది.

"కంగ్రాట్స్, వరుని వివరాలు చెప్పవమ్మా తల్లీ" అన్నాము.

"హైస్కూల్ సెక్షన్‌లో పనిచేసే ఎల్. డి. సి." అన్నది.

"యెవరూ? సుందరమా?" ఆశ్చర్యంగా అడిగాను.

"అవును. మీ రచనలన్నీ థియరీ కొరకేనా? ప్రాక్టికల్‌గా మాత్రం నేను ఎం. ఎస్సీ చదివాను పిహెచ్‌డీ కావాలి కదూ?" అడిగింది.

"ఓ., తంగం; అదికాదు.. అదికాదు." యెలా చెప్పాలి జనవరిలో అతని భార్యతో ఎగ్జిబిషన్‌లో కనిపించాడని, ఆవిడ వ్యవసాయం చూస్తూ ఊళ్లో ఉంటుందని. తంగం పెళ్ళి పోయింది. ఎవరో ఒకరు సుందరం వివాహితుడని చెబుతారు. తంగం ఏం చేస్తుంది.? నా తల తిరిగిపోయింది. ఇలాంటి కేసులు నాకే కనిపిస్తాయా? చట్టం, న్యాయం, ధర్మం తరువాత సంగతులు. అమ్మాయిలు, వివాహం కావలసిన స్త్రీలు జాగ్రత్తగా ఉండాలి. ప్రేమ అనేది సినిమానుంచి దిగుమతి చేసుకుని అదొక అనుభవం కోసం కాక ఆచరణకోసం, ఆమోదయోగ్యంగా ఉండాలి. వరుడి డిగ్రీల గురించి ఆరాటపడే కంటే అతని పూర్వాపరాలు తెలుసుకోవాలి.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం అయినా, మరేదయినా, వేదిక వరకే పరిమితం అయింది. ఇలాంటి సమస్యలు కనిపించవు. అమ్మాయిలూ జాగ్రత్త. నేను నా విద్యార్థినులకు చెప్పే మాట ఇదే. ★